


2లో.

రూ.1000 కోట్ల మైలురాయి దాటిన 'కల్కి 2898 ఏడీ'

RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103


సంపుటి - 1 సంచిక - 188 ఆదివారం 14 జూలై 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఉపఎన్నికల్లో

### ఇండియా కూటమి హవా

- 13 ఉపఎన్నికల్లో 10 చోట్ల ఇండియా
- కూటమి, రెండుచోట్ల ఎన్డీయే గెలుపు



**జులై 13,(జర్నలిస్ట్ వార్త):**
దేశవ్యాప్తంగా జరిగిన 13 ఉప ఎన్నికల్లో 10 చోట్ల ఇండియా కూటమి, రెండుచోట్ల బీజేపీ, ఒకచోట స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరిగాయి. ఉపఎన్నికలు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో ఇండియా కూటమి, మూడు రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది.పశ్చిమ బెంగాల్‌లో 4, హిమాచల్ ప్రదేశ్‌లో 3, ఉత్తరాఖండ్‌లో 2, పంజాబ్, బీహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఒక్కో స్థానంలో ఉప ఎన్నికలు జరిగాయి. హిమాచల్ ప్రదేశ్‌లో డెహ్రా, నలాగఢ్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా, హమీర్‌పూర్ స్థానంలో బీజేపీ విజయం సాధించింది. మధ్యప్రదేశ్‌లోని అమరవారా నుంచి బీజేపీ అభ్యర్థి కమలేశ్ ప్రతాప్ షా విజయం సాధించారు. పంజాబ్‌లోని జలంధర్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ, తమిళనాడులోని విక్రవాండిలో డీఎంకే, ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్, మంగ్లౌర్‌లలో కాంగ్రెస్ గెలుపొందింది. పశ్చిమ బెంగాల్‌లోని రాయ్‌గండ్, రణఘాట్ సౌత్, బాగ్దా, మానిక్తలాలో తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. బీహార్‌లోని రూపౌలిలో స్వతంత్ర అభ్యర్థి గెలిచారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పై అనుమానాలొద్దు

## జేఎన్టీయూలో సీఎం రేవంత్ రెడ్డి

- ఫీజు రీయింబర్స్‌మెంట్‌ప్రవేశపెట్టిందే కాంగ్రెస్: రేవంత్ రెడ్డి
- ప్రతి విషయంలో ప్రభుత్వ విధానం కీలకమని వెల్లడి
- కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులు
- తప్పనిసరిగా ఉండాలన్న సీఎం
- గత సీఎంల వల్ల ఐటీ, ఫార్మా రంగాల్లో మనం
- ముందున్నామన్న రేవంత్ రెడ్డి
- కళాశాలల్లో ఏఐకి సంబంధించిన కోర్సులు ఉండాలన్న రేవంత్ రెడ్డి

2 లో





## బీఆర్ఎస్ నుంచి ఆగని వలసలు

- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న అరికెపూడి గాంధీ
- ఇప్పటి వరకు కాంగ్రెస్‌లో చేరిన 9 మంది ఎమ్మెల్యేలు
- కండువా కప్పి గాంధీని ఆహ్వానించిన రేవంత్

2లో.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లో

### కానీ... షరతు విధిస్తున్నాం: బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి

- రాజీనామా చేసి రావాలని షరతు
- విధిస్తుండటంతో వెనుకడుగు
- వేస్తున్నారని వ్యాఖ్య
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరించి కాంగ్రెస్
- చేర్చుకుంటోందని ఆరోపణ



**హైదరాబాద్ జులై 13,(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చాలామంది బీజేపీతో టచ్‌లో ఉన్నారని... కానీ రాజీనామా చేసి రావాలని షరతు విధిస్తుండటంతో వెనకడుగు వేస్తున్నట్లుగా ఉందని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరించి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎప్పుడైనా... ఏమైనా జరగవచ్చునని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి అవినీతి పాలనపై బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. ప్రజాక్షేత్రంలో వారి అవినీతిని ఎండగడతామన్నారు.

మిగతాది 2లో...

## డ్రగ్స్ కట్టడికి హైస్కూళ్లలో ప్రహరీ క్లబ్స్

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్ జులై 13,(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలోని పాఠశాలల్లో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్‌ను అరికట్టేందుకు హైస్కూళ్లలో ప్రహరీ క్లబ్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పోలీసులు, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులతో కలిసి ప్రహరీ క్లబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యా కమిషనర్‌కు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.



## అన్ని జిల్లా కేంద్రాలకు ఏసీ బస్సులు

2లో.

- మంత్రి పొన్నం ప్రభాకర్
- మరో 1,500 బస్సుల కోసం ఆర్డర్ ఇచ్చినట్లు వెల్లడి
- దసరా లోపు నల్గొండ జిల్లాకు 30 ఎక్స్‌ప్రెస్, 30 లగ్జరీ
- బస్సులను ఇస్తామన్న మంత్రి

## నిరుద్యోగులకు నిరాశే మిగిలింది

### : ఎంపి ఈటల రాజేందర్



**హైదరాబాద్ జులై 13,(జర్నలిస్ట్ వార్త):**
ఉద్యోగాల భర్తీ జరుగుతుందని ఆశపడ్డ నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమ డిమాండ్లపై రౌండ్ టెంపుల్ సమావేశం సోమాజిగూడలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ

మిగతాది 2లో...

## రేవంత్ సర్కార్ అమానవీయం

పెన్షన్ కింద ఇచ్చిన రూ. 1.72 లక్షలు వెనక్కి ఇవ్వాలని వృద్ధురాలికి నోటీసులు.. మండిపడ్డ కేటీఆర్ ప్రభుత్వ తీరు కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్టుందని ఎద్దేవా రేవంత్ సర్కార్ అమానవీయ వైఖరికి ఈ ఉదంతం నిదర్శనమని ధ్వజం



# ఫీజు రీయింబర్స్‌మెంట్ పై అనుమానాలొద్దు

**హైదరాబాద్ జులై 13,(జర్నలిస్ట్ వార్త):** తొలిసారి పీజు రీయింబర్స్‌మెంట్ అన్నది ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలకు సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జేఎన్టీయూ పరిధిలో కళాశాలల నిర్వాహకులకు ప్రభుత్వ విధానం తెలియాలన్నారు. ప్రభుత్వ విధానాలు అందరికీ తెలిసేలా ప్రస్తుత కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విషయంలో ప్రభుత్వ విధానం చాలా కీలకమన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఫీజు రీయింబర్సుమెంట్స్ బకాయిలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలు నిరుద్యోగులను తయారు చేసే పరిశ్రమలుగా ఉండకూడదని వ్యాఖ్యానించారు. అభివృద్ధి చెందుతున్న దేశానికి సివిల్ ఇంజినీరింగ్ అత్యంత అవసరం అన్నారు. కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులను కచ్చితంగా నిర్వహించాలన్నారు. ఈ కోర్సులు లేకుంటే దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. గత ముఖ్యమంత్రుల నిర్ణయాల కారణంగా మనం ఫార్మా, ఐటీ రంగాల్లో ముందున్నామని ప్రశంసించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని కోర్సులు ఉండాలన్నారు. ఫార్మా, ఐటీ తర్వాత ఏఐ ప్రపంచాన్ని నడిపించబోతోందన్నారు. రాష్ట్రంలోని కళాశాలల్లో ఏఐకి సంబంధించిన కోర్సులను కూడా ప్రవేశపెట్టాలన్నారు. ఇందుకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందని హామీ ఇచ్చారు. త్వరలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసి అటానమస్ హోదా ఇస్తామన్నారు. పక్క రాష్ట్రాలతో పోటీపడే విధంగా కాకుండా ప్రపంచంతో పోటీ పడేవిధంగా మనం తయారు కావాలని సూచించారు. తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.

# రేవంత్ సర్కార్ అమానవీయం

**హైదరాబాద్ జులై 13,(జర్నలిస్ట్ వార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాసరి మల్లమ్మ అనే 80 ఏళ్ల వృద్ధురాలికి పెన్షన్ కింద ఇచ్చిన రూ. 1.72 లక్షలను వెనక్కి ఇవ్వాలంటూ ప్రభుత్వం నోటీసులు ఇవ్వడంపై మాజీ మంత్రి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు (కేటీఆర్) మండిపడ్డారు. ప్రభుత్వ తీరు కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్టుందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. మల్లమ్మకు ప్రభుత్వం పంపిన నోటీసును ఆమె ఫొటోతోపాటు జత చేశారు. అనర్హులైనప్పటికీ రూ. 1,72,928 ను పొందినందుకు ఆ సొమ్మును తిరిగి ఇవ్వాలని కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం పేరిట ఆమెకు రికవరీ నోటీసు పంపినట్లు అందులో రాసి ఉంది. 'కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న లబ్దిదారుల నుంచి సొమ్మని వెనక్కు రాబట్టే వింత చేష్టలు మొదలుపెట్టింది. ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్దిదారుల నుంచి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపమని నోటీసులు ఇస్తోంది. ఒంటరి మహిళగా పక్షవాతంతో బాధపడుతున్న దాసరి మల్లమ్మ వంటి వృద్ధుల నుంచి కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం రేవంత్ సర్కార్ అమానవీయ వైఖరికి నిదర్శనం' అని కేటీఆర్ దుయ్యబట్టారు. పేదలపై ఇటువంటి దుర్మార్గపు చర్యలను ప్రభుత్వం వెంటనే మానుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలే కాంగ్రెస్ సర్కార్ మీద తిరగబడతారని హెచ్చరించారు. 2017 నుంచి మల్లమ్మ డిపెండంట్ పెన్షన్ పొందుతున్నారు. వైద్య శాఖలో పనిచేసిన మల్లమ్మ కుమార్తె 2017లో మరణించడంతో నాటి నుంచి పెన్షన్ అందుకుంటున్నారు. అయితే ఆమె కుమార్తె ప్రభుత్వ ఉద్యోగం చేసినందున పెన్షన్ పొందే అర్హత మల్లమ్మకు లేదని అధికారులు చెబుతున్నారు.

# 52వేల దరఖాస్తులు

**హైదరాబాద్ జులై 13,(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ కోరుతూ భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటివరకు 33 శాఖలు కలిపి 52,235 ఉద్యోగుల దరఖాస్తులు జిఏడికి వచ్చాయి. గతంలో ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం 317 జిఒ బాధిత ఉద్యోగుల కోసం వెబ్ పో ర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈనెల 18వ తేదీన 317 జిఒపై కేబినేట్ సబ్ కమిటీ సమావేశం కానున్న నేపథ్యం లో అన్ని శాఖల స్పెషల్ సిఎస్‌లు, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, సెక్రటరీలు ఉద్యోగులకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని జిఎడి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే పూర్తి సమాచారంతో సమావేశానికి ఆయా శాఖల అధికారులు హాజరుకానున్నారు. అయితే ప్రభుత్వానికి వచ్చిన విజ్ఞప్తుల్లో స్పౌస్ కేసుల కింద- 4,984, మెడికల్ కేటగిరీ -కింద 1,573 మ్యూచువల్ కేటగిరీ కింద- 841, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 344, లోకల్ కేటగిరీ కింద 30,291, ఇతర కేటగిరీల కింద %-% 14,202 వచ్చాయి. ఇందులో అత్యధికంగా స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి 20,209, హెూం శాఖ నుంచి 11,417 కేసులు, వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నుంచి 4,833, రెవెన్యూ నుం చి 2,676 కేసులు, లా అండ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి ఒక్కో దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు చేసుకున్నారు. అయితే భారీ గా వచ్చిన దరఖాస్తుల్లో 5 నుంచి 10 వేల మంది ఉద్యోగులకు మాత్రం నష్టం జరిగిందని తెలుస్తోంది. అయితే ఈ దరఖాస్తుల విషయంలో పూర్తి స్థాయి విచారణ చేసిన అనంతరమే ప్రభు త్వం ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అయితే భారీగా వచ్చిన దరఖాస్తుల వల్ల ఇన్ని రోజులుగా నష్టపోయిన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని ప్రభు త్వం భావిస్తున్నట్టుగా సమాచారం. అందులో భాగంగానే దరఖాస్తుల విషయంలో స్క్రూటీని, విచారణను సమగ్రంగా చేపట్టాలని, ఆయా శాఖలు ఇచ్చే నివేదిక కూడా పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించినట్టుగా తెలిసింది. స్కూల్ ఎ డ్యుకేషన్‌లో స్పౌస్ కేసులు 3,033, మెడికల్ కేసులు 399, మ్యూచ్‌వల్ కేసులు 203, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 165, లోకల్ 11,271 కేసులు, ఇతరులు 5,138 కేసులు మొత్తం 20, 209 దరఖాస్తులు స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి ప్రభుత్వానికి అందాయి. హెూంశాఖ నుంచి స్పౌస్ కేసులు 392,



మెడికల్ 330, మ్యుచ్‌వల్ 300, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 16, లోకల్ 7,351 కేసులు, ఇతరులు 3,028 కేసులు మొత్తం 11,417 మంది దరఖాస్తు చేసుకున్నారు. వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నుంచి స్పౌస్ కేసులు 317, మెడికల్ 268, మ్యుచ్‌వల్ 45, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 51, లోకల్ 2,356 కేసులు, ఇతరులు 1,796 కేసులు మొత్తం 14,833 మంది ఉద్యోగులు, రెవెన్యూ నుంచి స్పౌస్ కేసులు 216, మెడికల్ 102, మ్యుచ్‌వల్ 63, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 15, లోకల్ 1,481 కేసులు,ఇతరులు 799 కేసులు మొత్తం 2,676 మంది ఉద్యోగులు, పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ స్పౌస్ కేసులు 177, మెడికల్ 94, మ్యుచ్‌వల్ 56, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 08, లోకల్ 1,415 కేసులు, ఇతరులు 640 కేసులు మొత్తం 2,390 మంది ఉద్యోగులు, సోషల్ వెల్ఫేర్ నుంచి స్పౌస్ కేసులు 158, మెడికల్ 44, మ్యుచ్‌వల్ 38, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 20, లోకల్ 1,175 కేసులు, ఇతరులు 362 కేసులు మొత్తం1,797 మంది ఉద్యోగులు, అటవీ, పర్యావరణ నుంచి స్పౌస్ కేసులు 82, మెడికల్ 51, మ్యుచ్‌వల్ 52, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 08, లోకల్ 732 కేసులు, ఇతరులు 310 కేసులు మొత్తం 1,235 మంది ఉద్యోగులు, ట్రైబుల్ వెల్ఫేర్ కింద స్పౌస్ కేసులు 111, మెడికల్ 36, మ్యుచ్‌వల్ 23, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 08, లోకల్ 650 కేసులు, ఇతరులు 320 కేసులు మొత్తం 1,140 మంది ఉద్యోగులు, హయ్యర్ ఎడ్యుకేషన్ కింద స్పౌస్ కేసులు 57, మెడికల్ 25, మ్యుచ్‌వల్ 11, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 15,లోకల్ 564 కేసులు, ఇతరులు 193 కేసులు మొత్తం 865 మంది ఉద్యోగులు, పశు సంవర్ధక, మత్య శాఖలో స్పౌస్ కేసులు 22, మెడికల్ 10, మ్యుచ్‌వల్ 03, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 05, లోకల్ 383 కేసులు, ఇతరులు 218 కేసులు మొత్తం 641 మంది ఉద్యోగులు, మైనార్టీ వెల్ఫేర్‌లో స్పౌస్ కేసులు 117, మెడికల్ 22, మ్యుచ్‌వల్ 06, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 04, లోకల్ 363 కేసులు, ఇతరులు 104 కేసులు మొత్తం 616 మంది ఉద్యోగులు, వ్యవసాయ, కో ఆపరేటివ్ శాఖలో స్పౌస్ కేసులు 36, మెడికల్ 17, మ్యుచ్‌వల్ 07, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 10, లోకల్ 358 కేసులు, ఇతరులు 179 కేసులు మొత్తం 607 మంది ఉద్యోగులు, ఇరిగేషన్ శాఖలో స్పౌస్ కేసులు 22, మెడికల్ 27, మ్యుచ్‌వల్ 0, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 0, లోకల్ 361 కేసులు, ఇతరులు 118 కేసులు మొత్తం 528 మంది ఉద్యోగులు, పురపాలక శాఖలో స్పౌస్ కేసులు 27, మెడికల్ 26, మ్యుచ్‌వల్ 09, సెంట్రల్ గవర్నమెంట్ స్పౌస్ కేటగిరీ -కింద 0, లోకల్ 291 కేసులు, ఇతరులు 146 కేసులు మొత్తం 499 మంది ఉద్యోగులు ఇలా మొత్తం 33 శాఖల నుంచి ఉద్యోగులు 317 జిఓ కింద తమను బదిలీ చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.

# నిరుద్యోగులకు నిరాశే మిగిలింది: ఎంపి ఈటల రాజేందర్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాల భర్తీ జరుగుతుందని ఆశపడ్డ నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమ డిమాండ్లపై రౌండ్ టెంపుల్ సమావేశం సోమాజిగూడలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాల భర్తీ దేవుడు ఎరుగు, ఇప్పుడు జరుగుతున్న ఉద్యోగాల పరీక్షకు గ్యాప్ ఇవ్వమని అడిగితే గొడ్లను కొట్టినట్టు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోచింగ్ సెంటర్లు డబ్బులు ఇస్తే నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నారని సిఎం అభాండాలు వేస్తుంటే కంచె చేను మేసినట్టు ఉందని ఆరోపించారు. అహంకారంతో వ్యవహరిస్తే కెసిఆర్‌కు ఏ గతి పట్టిందో మీకు కూడా అదే పడుతుంది హెచ్చరిస్తూ ఆ సోయితో పనిచేయాలని సూచించారు. బేషజాలకు పోకుండా వారు అడుగుతున్న డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించాలని ఈటల రాజేందర్ కోరారు. రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని అన్నారు. వీరంతా ఉన్నత చదువులు చదివిన వారని తెలిపారు. వీరికి ఏజెన్సీల ద్వారా జీతాలు అందిస్తున్నారని, ఈఎస్ఐ, పిఎఫ్, జిఎస్‌టి పోయిన తర్వాత రూ.9 వేలు కూడా రావడం లేదని తెలిపారు. వీరు అడుగుతున్న డిమాండ్లు పెద్దవి కావని అన్నారు. డిపార్టుమెంట్ నేరుగా జీతాలు ఇవ్వాలనీ కోరుతున్నారని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరారు. నెల వారీగా జీతాలు ఇవ్వాలని, ఉద్యోగం తీసివేయకుండా భద్రత కల్పించాలని ఎంపీ పేర్కొన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ కార్డులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లో

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అమలు చేయలేదన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన 419 హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో అతి తక్కువ కాలంలో అప్రతిష్ట మూటకట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. కేంద్రం ఇచ్చిన అమృత్ పథకం నిధుల టెండర్లలో జరిగిన అవినీతిని నిరూపించేందుకు తాము సిద్ధమన్నారు. గ్లోబల్ టెండర్లలో 40 శాతం లెస్‌కు పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. పాలనలో జవాబుదారీతనం... పారదర్శకత లేవన్నారు. పేరుకే ప్రజాపాలన అని విమర్శించారు. ప్రజాదర్బార్ కనిపించకుండా పోయిందన్నారు. ప్రజాపాలన పేరు మీద రాక్షస పాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ బాబా.. డజను దొంగలుగా పాలన తెలంగాణలో నడుస్తోందని విమర్శించారు.

# అన్ని జిల్లా కేంద్రాలకు ఏసీ బస్సులు



**హైదరాబాద్ జులై 13,(జర్నలిస్ట్ వార్త):** ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఆయా ప్రాంతాలకు బస్సుల సంఖ్యను పెంచుతున్నామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొత్తగా 1,000 బస్సులను కొనుగోలు చేశామని, మరో 1,500 బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి నల్గొండ-హైదరాబాద్ నాన్‌స్టాప్ ఏసీ, 3 డీలక్స్ బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ... దసరా లోపు నల్గొండ జిల్లాకు 30 ఎక్స్‌ప్రెస్, 30 లగ్జరీ బస్సులను ఇస్తామన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు 21 శాతం డీఏ ఇచ్చామని గుర్తు చేశారు. రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన రూ.200 కోట్లను నెలాఖరులోగా చెల్లిస్తామని తెలిపారు. ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గ కేంద్రం నుంచి లగ్జరీ బస్సులు నడుపుతామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఏసీ బస్సులు ప్రారంభిస్తామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. త్వరలో నల్గొండ జిల్లాకు మరిన్ని బస్సులు తెస్తామన్నారు. కొత్త బస్సుల్లో నల్గొండకు 100 కేటాయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు.


# బీఆర్ఎస్ నుంచి కొనసాగుతున్న వలసలు.. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న అరికెపూడి గాంధీ



**జులై 13,(జర్నలిస్ట్ వార్త):** పదేళ్లపాటు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్‌కు మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత వరుస షాకులు తగులుతున్నాయి. ఆ పార్టీ నుంచి అధికార కాంగ్రెస్‌లోకి వలస ప్రవాహం కొనసాగుతోంది. పార్టీ ఎమ్మెల్యేలతో అధినేత కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమై బుజ్జగిస్తున్నప్పటికీ ఎమ్మెల్యేల వలసలకు మాత్రం అడ్డుకట్ట వేయలేకపోతున్నారు.

ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. నిన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో హస్తం పార్టీ కండువా కప్పుకోగా, తాజాగా ఈ రోజు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరారు. రేవంత్‌రెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన చేరికతో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 9కి పెరిగింది.

# 98 శాతం పూర్తయిన చర్లపల్లి రైల్వే స్టేషన్ పనులు:మంత్రి కిషన్‌రెడ్డి



**జులై 13,(జర్నలిస్ట్ వార్త):** నగర శివారులోని చర్లపల్లి స్టేషన్‌ను ఆధునీకరించి, విస్తరించి చేపట్టి పనులు 98 శాతం పూర్తయ్యాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. మరికొన్ని రోజుల్లో ప్రారంభానికి సిద్ధమవుతూ సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటోందని అన్నారు. శనివారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ విషయాన్ని ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని చర్లపల్లి టెర్మినల్ ఫోటోలను కూడా విడుదల చేశారు. తెలంగాణలో నాలుగో అతిపెద్ద రైల్వే స్టేషన్ కానుందని వెల్లడించారు. 9 ఫ్లాట్ ఫాంలతో అందుబాటులోకి రానుందని తెలిపారు. లోక్ సభ ఎన్నికలకు ముందే పూర్తి కావాల్సిన ఈ రైల్వే స్టేషన్ త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి రానుందని అన్నారు. రూ.434 కోట్ల బడ్జెట్‌లో ఈ స్టేషన్ ఆధునీకరణ జరుగుతోందని పేర్కొన్నారు. ఈ స్టేషన్ అందుబాటులోకి వస్తే సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గుతుందని తెలిపారు. సుదూర ప్రాంత రైళ్లు, ఎంఎంటీఎస్ రైళ్లను మారడానికి ఎంతోమందికి ఈ స్టేషన్ మరింత అనుకూలంగా ఉంటుందని వివరించారు. ఎయిర్ పోర్టును మైమరపించేలా రైల్వే స్టేషన్ అద్భుతంగా నిర్మించినట్లు తెలిపారు.

## జ్ఞానశక్తిని శివదూతిమాతగా దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారు



వరంగల్, జులై 13,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ మహానగరం భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు శనివారం 8వ, రోజుకు చేరుకున్నాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి కే. శేషు భారతి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపిన వివరాల ప్రకారం ఆలయంలో నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి, ఉగ్రామాత నిత్యా గాను, షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని శివదూతీమాత గాను అంకరించి, పూజారాధనలు నిర్వహించినట్లు తెలిపారు. ఏ తిథికి, ఏ దేవత అధిదేవతో ఆ దేవతను ఆరాధించడం వల్ల ఆ రోజంతా శుభప్రదమౌతుందని జ్యోతిశ్శాస్త్రం చెబుతుందన్నారు. అందువల్ల భక్తులందరికీ శుభప్రదం కావాలని ఆలయంలో అర్చకులు ముందుగా సూర్యోపాసన చేశారు. దశమహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి, సప్తమికి, తిథికి అధిదేవత ఉగ్రామాత, ఈమెను ఉగ్రతారా అని కూడా అంటారు. ఈమెయే శ్రీరాముని చైతన్య శక్తిగా తంత్రాలు చెబుతున్నాయన్నారు. ఈమెను ఉపాసించిన వారికి సామ్రాజ్యైశ్వర్యము, శత్రువిజయము, కలుగుతాయని చెప్పారు. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి సప్తమికి అధిదేవత శివదూతి అమ్మవారు. అమ్మవారి జ్ఞానశక్తిని శివదూతిమాతగా అలంకరించి ఆరాధించారు. అమ్మవారు రాక్షసులను పాతాళానికి వెళ్ళిపోయి జీవించమని, తనమాటగా చెప్పమని శంకరుని శుంభాసురుని దగ్గరికి దూతగా పంపుతుంది. అప్పటి నుండి అమ్మవారిని శివదూతిగా శాస్త్రాలు కీర్తించాయని వివరించారు. శివదూతి అమ్మవారిని సేవించడం వల్ల అపరిష్కృతంగా ఉన్న వ్యవహారాలన్నీ చక్కబడతాయని అర్చకులు తెలిపారు.

# ప్రజాపాలన సేవా కేంద్రాలు తనిఖీ

**- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి**







వరంగల్, జులై 13,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి శనివారం వర్ధన్నపేట మండల పరిధిలో పర్యటించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కొంత సమయం పాటు ముచ్చటించారు. వారు ప్రత్యేకించి, పర్యటిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కల వినియోగంపై విద్యార్థులకు వివరించారు. పాఠశాలలోని మౌలిక వసతుల పట్ల విద్యార్థులను ఆరా తీశారు. అనంతరం వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలకు ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ లబ్ది అందని ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు తీసుకున్నారు. ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ద్వారా నమోదు చేయడానికి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచన చేశారు. ఇప్పటి వరకు ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ, మండల తహాశీల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మామునూరులో ఘోర రోడ్డు ప్రమాదం

**- గుర్తు తెలియని వాహనం ఢీకొని హెూంగార్డు మృతి**




**వరంగల్, జులై 13,(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా పరిధిలోని ఖిలా వరంగల్ మండలం మామునూరులో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మామునూరు ఎస్సై కృష్ణవేణి తెలిపిన వివరాల ప్రకారం వడ్డేపల్లి కోమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోమల భర్త సుధాకర్ 55సం: రాలుఆయన మామునూర్ ఫోర్త్ బెటాలియన్ లో హెూంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఉదయం 6 గంటల సమయానికి బెటాలియన్ లో విధులకు హాజరు కావాలని మామునూరులోని తన ఇంటి వద్ద నుంచి నడుచుకుంటూ, ఫోర్త్ బెటాలియన్ వైపు వెళుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆయన అక్కడికక్కడే మృతి చెందారని ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మృతునికి భార్య కోమల, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి

**- ఆధార్ పార్టీ కొత్తగూడెం జిల్లా చైర్మన్ కంటే కేశవ గౌడ్**



వరంగల్, జులై 13,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల సంఖ్యను పెంచాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ కంటే కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం సత్తుపల్లిలో పలు బస్సులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బస్సుల్లో 50 సీట్లు ఉంటే ప్రయాణికులు భారీగా ఉండటంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు అధికంగా బస్సులో ప్రయాణించటం జరుగుతుందని, అందువల్ల బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. బస్సులు తక్కువగా ఉండటంతో ప్రయాణికులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. అదేవిధంగా ఆరు గ్యారంటీల్లో భాగంగా మిగతా 5 గ్యారెంటీలను కూడా అమలు చేయాలన్నారు. అనంతరం ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యల కోసం ఆధార్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వారి వెంట నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకుందాం

**- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**






**వరంగల్, జులై 13,(జర్నలిస్ట్ వార్త):** శాంతియుత వాతావరంలో పండుగలను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. మొహర్రం, తొలి ఏకాదశి పండుగలు సమీపిస్తున్న సందర్భంగా సెంట్రల్ జోన్ పరిధిలోని శాంతి పరిరక్షణ కొరకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలకు చెందిన వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ శాంతి పరిరక్షణ కమిటీ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా పండుగల వేళ అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సూచన చేశారు. వివిధ మత పెద్దలు అధికారులకు పలు సలహాలు, సూచనలు అందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన చరిత్ర వున్న ఓరుగల్లు మహానగరంలో ప్రజలందరు పండుగలను సోదరభావంతో కలిసి జరుపుకోవడం ఇక్కడి ప్రజల ప్రత్యేకత అన్నారు. ముఖ్యంగా పండుగల సమయంలో ప్రతీ ఒక్కరు ఇతర మతాలను గౌరవిస్తూ, పండుగులను జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ చెప్పుకొచ్చారు. ఇదే సమావేశంలో గంజాయిపై పోలీస్ కమిషనర్ ప్రస్తావిస్తూ, మతాలు ఏవైనా ముందుగా తమ పిల్లలను గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా జాగ్రత్త పడాలన్నారు. ప్రధానంగా తమ పిల్లల కార్యకలాపాలతో, వ్యవహారశ్కెలిపై పెద్దలు గమనించాలన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నిర్మూలనకు అన్ని మతాల వారు తమ వంతు సహాకరాన్ని అందించాలని కోరారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి, ఏసిపిలు దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్, తిరుమల్, ఇన్స్పెక్టర్లు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ,ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్, జులై 13,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శనివారం వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యేలకు పూల మొక్కను అందజేసి, శాలువాతో సన్మానించారు. సన్మానించి వారిలో కాంగ్రెస్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్, చీటూరి రాజు, మహిళా కాంగ్రెస్ నేతలు లింగం రజిత రెడ్డి, పాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

**- పర్యావరణ హితంకై కృషి చేయాలి**



వరంగల్, జులై 13,(జర్నలిస్ట్ వార్త): పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. శనివారం డాక్టర్ పెసరు విజయ్ చంద్ర రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు గీసుకొండ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గీసుకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, పలు దేవాలయాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయ్ చంద్ర రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యమైన భారతదేశాన్ని నిర్మించుకోవాలంటే మొక్కలు నాటాలన్నారు. సమాజంలోని ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి పర్యావరణ హితం కై కృషి చేయాలన్నారు. అప్పుడే సంపూర్ణ వికసిత్ భారత్ సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కన్వీనర్ ములుక ప్రసాద్, మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ విక్రమ్, జిల్లా కార్యదర్శి మోలుగురి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పగడాల రాజకుమార్, సీనియర్ నాయకులు కూతురు రాజు, డాక్టర్ రాజిరెడ్డి, ఆకుల వెంకన్న తదితరులు ఉన్నారు.

# భయపెడుతున్న మరో ప్రాణాంతక వైరస్




కరోనా వైరస్ ప్రభావం ఇంకా పూర్తిగా తగ్గలేదు. రకరకాల వేరియెంట్‌లతో తన పంజా విసురుతూనే ఉంది. ఇలాంటి తరుణంలో మరిన్ని ప్రాణాంతక వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. ప్రజల జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తూ.. అల్లకల్లోల వాతావరణం సృష్టిస్తున్నాయి. ఇప్పుడు తాజాగా చాందిపుర అనే వైరస్ గుబులు పుట్టిస్తోంది. ఇప్పటికే దీని బారిన పడి నలుగురు పిల్లలు మృతి చెందారు. మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. దీంతో.. అధికారులు అప్రమత్తమయ్యారు. ఇటీవల గుజరాత్‌లోని సబర్‌కాంతా జిల్లాలో నలుగురు పిల్లలు జ్వరం, ఫ్లూ వంటి లక్షణాలతో ఆసుపత్రిలో చేరారు. అయితే.. కొన్ని రోజుల్లోనే వాళ్లు చనిపోయారు. జులై 10వ తేదీన వాళ్లు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో.. వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. చాందిపుర వైరస్ వల్లే వీళ్లు మృతి చెంది ఉంటారని హిమ్మత్‌నగర్ ఆసుపత్రి పీడియాట్రిక్ వైద్యులు భావిస్తున్నారు. మరో ఇద్దరు చిన్నారుల్లోనూ అవే లక్షణాలు కనిపించడంతో.. వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. మొత్తం ఆరుగురు పిల్లల రక్త నమూనాలను సేకరించి.. పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్‌ఐవి)కి పంపారు. వాటి ఫలితాల కోసం వేచి చూస్తున్నామని సబర్‌కాంత జిల్లా ఆరోగ్యవాఖ అధికారి రాజ్ సుతారియా వెల్లడించారు.

కాగా.. ఈ చాందిపుర వైరస్ మెదడువాపుకు కారణమవుతుంది. ఇది సోకిన కొన్ని రోజుల్లోనే రోగి మరణిస్తాడు. ఇది దోమలు, పురుగుల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వైరస్ సోకిన వారిలో జ్వరం, ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. ఈ వైరస్ కారణంగా నలుగురు పిల్లలు రోజుల వ్యవధిలోనే మృతి చెందడంలో.. అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఈ వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు.. ప్రభావిత ప్రాంతాల్లో పురుగులను చంపేస్తున్నారు. ప్రజలు సైతం అలర్ట్‌గా ఉండాలని, అసురక్షిత ప్రాంతాల్లో ఎక్కువగా సంచరించొద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఎవరిలోనైనా జ్వరం, ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తే.. వెంటనే దగ్గరలోని ఆసుపత్రిలో చేరి, చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ఉపఎన్నికల్లో బీజేపీకి షాక్




10చోట ఇండియా కూటమి

దేశవ్యాప్తంగా జరిగిన 13 ఉప ఎన్నికల్లో 10 చోట్ల ఇండియా కూటమి, రెండుచోట్ల బీజేపీ, ఒకచోట స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరిగాయి. ఉపఎన్నికలు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో ఇండియా కూటమి, మూడు రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. పశ్చిమ బెంగాల్‌లో 4, హిమాచల్ ప్రదేశ్‌లో 3, ఉత్తరాఖండ్‌లో 2, పంజాబ్, బీహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఒక్కో స్థానంలో ఉప ఎన్నికలు జరిగాయి. హిమాచల్ ప్రదేశ్‌లో డెహ్రా, నలాగఢ్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోగా, హమీర్‌పూర్ స్థానంలో బీజేపీ విజయం సాధించింది. మధ్యప్రదేశ్‌లోని అమరవారా నుంచి బీజేపీ అభ్యర్థి కమలేశ్ ప్రతాప్ షా విజయం సాధించారు. పంజాబ్‌లోని జలంధర్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ, తమిళనాడులోని విక్రవాండిలో డీఎంకే, ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్, మంగ్లౌర్‌లలో కాంగ్రెస్ గెలుపొందింది. పశ్చిమ బెంగాల్‌లోని రాయ్‌గంజ్, రణఘాట్ సౌత్, బాగ్దా, మానిక్తలాలో తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. బీహార్‌లోని రూపౌలిలో స్వతంత్ర అభ్యర్థి గెలిచారు.

## ట్రంప్‌కు భారీ విరాళం..

టెస్లా అధినేత, ఎక్స్ చైర్ పర్సన్ ఎలాన్ మాస్క్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు భారీ విరాళం అందజేశారు. రిపబ్లికన్ల తరఫున బరిలోకి దిగిన డొనాల్డ్ ట్రంప్‌నకు భారీ మొత్తంలో నగదు అందజేశారని బ్లూమ్‌బర్గ్ నివేదించింది. నేరుగా ట్రంప్‌కి కాకుండా అమెరికా పీఏసీ (పొలిటికల్ యాక్షన్ కమిటీ)కి డొనేట్ చేశారు. ఈ కమిటీ ట్రంప్ తరఫున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి నగదు అందజేసిన సంస్థలు/ వ్యక్తుల పేర్లను 15వ తేదీన (సోమవారం) పీఏసీ వెల్లడించనుంది.

## మనుస్మృతి కాపీలను మోదీ, రాహుల్ తగలబెట్టాలి



**ముంబై:** ఒకవేళ ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తే, అప్పుడు వాళ్లు మనుస్మృతి కాపీలను తగులబెట్టాలని వంచిత్ బహుజన్ అగాధీ వ్యవస్థాపకుడు ప్రకాశ్ అంబేద్కర్ తెలిపారు. రాజ్యాంగాన్ని రాసిన బాబా సాహెబ్ అంబేద్కర్ మనువడే ప్రకాశ్ అంబేద్కర్. ఆయన ఓ న్యాయవాది, రాజకీయవేత్త, సామాజిక కార్యకర్త. గతంలో రాజ్యసభ, లోక్‌సభ సభ్యుడిగా చేశారు. ఒవకేళ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు నిజంగా రాజ్యాంగాన్ని ప్రేమిస్తే, అప్పుడు మనుస్మృతి కాపీలను తగులబెట్టాలని మోదీ, రాహుల్‌ను డిమాండ్ చేస్తున్నట్లు ప్రకాశ్ అంబేద్కర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రాజ్యాంగాన్ని వెన్నుపోటు పొడిచాయన్నారు. పేదవారిని, అణగారిన కులాలను ఆ పార్టీలు మోసం చేశాయన్నారు. రాజ్యాంగంలో బాబా సాహెబ్ పొందుపరిచిన ఆశయాలను, విలువలకు ఆ పార్టీలు తూట్లు పొడిచాయని ప్రకాశ్ అంబేద్కర్ ఆరోపించారు. న్యాయ విద్యార్థులకు మనుస్మృతి బోధించాలని ఇటీవల ఢిల్లీ వర్సిటీలో ఓ ప్రతిపాదన వచ్చిన విషయం తెలిసిందే. ఆ ప్రతిపాదనను వర్సిటీ వీసీ కొట్టిపారేశారు.

## ఉత్తర భారతదేశాన్ని వణికిస్తున్న వరుణుడు..




రుతు పవనాల ప్రభావంతో ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలు వర్షాలకు అతలాకుతలం అవుతున్నాయి. మరీ ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో పరిస్థితి దారుణంగా ఉంది. ఇక తెలుగు రాష్ట్రాల్లోకి రుతుపవనాలు ప్రవేశించడంతో వర్షాల ప్రభావం స్పష్టంగా తెలుస్తోంది. కుండపోత వర్షాలతో కొన్ని ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నారు. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాలను వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. రెండు జిల్లాల్లోనూ రోడ్లన్నీ జలమయం అయ్యాయి. గుంతల్లోకి వరద నీరు చేరడంతో పలు ప్రాంతాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. రాజమండ్రి, రాజానగరం, చింతూరు, గోకవరం, కోరుకొండ, రంపచోడవరం ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. మోరంపూడి జంక్షన్ వద్ద సైతం నీరు చేరి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా ప్రజలకు సైతం వర్షాలు ఇళ్లకే పరిమితం చేశాయి. అలాగే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో చిరు జల్లులు పడుతుండగా.. భద్రాచలంలో వర్షపు నీటితో పర్ణశాల నీట మునిగింది. దీంతో అధికారులు భక్తులకు అనుమతి నిరాకరిస్తున్నారు. రుతుపవనాల ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ మరికొన్ని రోజులపాటు ఇలాంటి పరిస్థితే కొనసాగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు.

ఉత్తరాది రాష్ట్రాల్లో ఇదీ పరిస్థితి..!

ఇక ఉత్తర భారతదేశం విషయానికి వస్తే రుతుపవనాల దెబ్బకు ప్రజలు అల్లాడిపోతున్నారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. అసోం, ఉత్తరప్ర దేశ్, ఉత్తరాఖండ్, ముంబై, హిమాచల్, ఢిల్లీ రాష్ట్రాల్లో ప్రయాణం చేయాలంటే నకరం చూడాల్సి వస్తోంది. తాగునీటి కోసం సైతం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటే పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరవాసులను సైతం వర్షాలు బెంబేలెత్తిస్తున్నాయి. రెండ్రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ట్రాఫిక్ సమస్య తలెత్తి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ వర్షం బీభత్సం సృష్టిస్తోంది. ఆయా రాష్ట్రాల్లో వర్షాల దెబ్బకు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. పర్యాటక ప్రాంతాల్లోని ప్రజలు సైతం ఎక్కడివారు అక్కడే ఇరుక్కుపోయారు. ఉత్తరాఖండ్‌లో సుమారు వేల ఎకరాల్లో పంట పొలాలు దెబ్బతిన్నట్లు అక్కడి అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక హిమాచల్ ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. బిహార్‌లో ఏడు జిల్లాల్లోని పలు ప్రాంతాలు వర్షాలకు నీట మునిగాయి. పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, బిహార్ తదితర రాష్ట్రాల్లో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు.

## కాంగ్రెస్ తప్పులను మనం చేయెద్దు..



**పనాజీ:** కాంగ్రెస్‌ను అధికారం నుంచి గద్దె దింపడానికి దారితీసిన తప్పిదాలను బీజేపీ పునరావృతం చేయవద్దని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ మేరకు సొంత పార్టీని హెచ్చరించారు. భిన్నత్వం ఉన్న పార్టీ బీజేపీ అన్న ఎల్‌కే అద్వానీ వ్యాఖ్యలను గుర్తు చేశారు. శుక్రవారం గోవాలో జరిగిన పార్టీ అత్యున్నత స్థాయి సమావేశంలో నితిన్ గడ్కరీ మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పుల వల్లనే ప్రజలు బీజేపీని ఎన్నుకున్నారని తెలిపారు. 'కాంగ్రెస్ చేసిన పనిని మనం కొనసాగిస్తే, (అధికారం నుంచి) వారి నిష్క్రమణ, మన ప్రవేశం వల్ల ప్రయోజనం ఉండదు' అని అన్నారు. కాగా, తన గురువు, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీ వ్యాఖ్యలను ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ ప్రస్తావించారు. 'మనది భిన్నత్వం ఉన్న పార్టీ అని అద్వానీ చెప్పేవారు. ఇతర పార్టీల కంటే మనం ఎంత భిన్నంగా ఉన్నామో అర్థం చేసుకోవాలి' అని అన్నారు. మరోవైపు రాబోయే రోజుల్లో దేశంలో సామాజిక, ఆర్థిక సంస్కరణలు తీసుకురావడానికి రాజకీయాలు ఒక సాధనమని, పార్టీ కార్యకర్తలు ఇది తెలుసుకోవాలని నితిన్ గడ్కరీ తెలిపారు. సొంత రాష్ట్రమైన మహారాష్ట్ర రాజకీయాలను ఆయన ప్రస్తావించారు. కుల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని సూచించారు. 'ఈ ధోరణిని అనుసరించకూడదని నేను నిర్ణయించుకున్నా. కుల ఆధారిత రాజకీయాలు చేయబోనని ప్రజలకు చెప్పా. కులం గురించి మాట్లాడే వారికి బలమైన కిక్ వస్తుంది' అని అన్నారు. అలాగే అవినీతి రహిత దేశాన్ని సృష్టించడానికి సరైన ప్రణాళిక చేయాలని పార్టీకి పిలుపునిచ్చారు.

## ఎయిమ్స్ నుంచి రాజ్‌నాథ్ సింగ్ డిశ్చార్జి




**న్యూఢిల్లీ:** వెన్నునొప్పి కారణంగా ఎయిమ్స్‌లో చేరిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. రెండ్రోజుల క్రితం ఆయన వెన్నునొప్పి కారణంగా ఆసుపత్రిలోని న్యూరోసర్జరీ విభాగంలో చేరారు. నొప్పి తీవ్రతను గుర్తించి చికిత్స అందించామని, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఎయిమ్స్ మెడికల్ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ రీమా దాదా తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ మూడ్రోజుల క్రితమే 73వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కఠోర శ్రమ, సేవాభావంతో ప్రజల మన్ననలను రాజ్‌నాథ్ అందుకున్నారని, రక్షణ శాఖ మంత్రిగా భారతదేశ రక్షణ సంపత్తిని పటిష్టం చేయడంలో ముందున్నారని అన్నారు. రాజ్‌నాథ్ సింగ్ చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని తన సందేశంలో మోదీ అభిలషించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్‌నాథ్ ఆర్‌ఎస్‌ఎస్ విద్యార్థి విభాగమైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సభ్యుడిగా తన కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బీజేపీ యువజన విభాగంలో చేరారు. వివాదరహితుడిగా పేరున్న ఆయన ప్రస్తుతం లక్నో లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వరుసగా రెండోసారి రక్షణ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2014లోనూ మోదీ తొలి మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. 1977-80, 2001-2003 వరకూ ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యేగా, 1991 నుంచి 1992 వరకూ యూపీ విద్యాశాఖ మంత్రిగా, 1999 నుంచి 2000 వరకూ కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రిగా ఆయన పనిచేశారు. 2000-2002లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 2003లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు.

## స్కైడైవింగ్ చేసిన కేంద్ర పర్యాటక మంత్రి



కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పెద్ద సాహసమే చేశారు. ప్రపంచ స్కై డైవింగ్ డే ను పురస్కరించుకుని శనివారం గగనతలంలో వేగంగా వెళ్తున్న విమానంలో నుంచి ఆయన పారాచూట్‌తో కిందకు దూకారు. అయితే ఒక నిపుణుడి సాయంతో ఆయన ఈ సాహసోపేతమైన ఫీట్‌లో పాల్గొన్నారు. విమానం నుంచి వారు దూకిన కొద్ది క్షణాలకు పారాచ్యూట్ తెరుచుకుంది. ఆ తర్వాత మేఘాల మీద తేలియాడుతూ వారు భూమి మీదకు చేరుకున్నారు. లేటు వయసులో కేంద్ర మంత్రి చేసిన ఈ సాహసాన్ని కింది వీడియోలో మీరే స్వయంగా చూడండి..

## బద్రీనాథ్, మంగళౌర్‌లో కాంగ్రెస్ విక్టరీ



**డెహ్రాడూన్:** కాంగ్రెస్ పార్టీ ఉత్తరాఖండ్‌లోని రెండు కీలక అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించింది. బద్రీనాథ్, మంగళౌర్‌లో విజయకేతనం ఎగురవేసింది. జూలై 10వ తేదీన జరిగిన ఉపఎన్నికల ఫలితాలను శనివారంనాడు ప్రకటించారు. ఎన్నికల కమిషన్ ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో బద్రీనాథ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి లఖ్‌పట్ సింగ్ బుటోలా 28,161 ఓట్లు సాధించి గెలుపు సొంతం చేసుకున్నారు. మంగళౌర్ నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి క్వాజీ మొహమ్మద్ నిజాముద్దీన్ 31,727 ఓట్లు సాధించి విజయాన్ని సాధించారు. ఓవైపు ఫలితాలు వెలువడుతుండగానే కాంగ్రెస్ కార్యకర్తలు గెలుపు సంబరాలు చేసుకున్నారు.

# వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నా ఎమర్జెన్సీ విధించి ఉండేవారు



**ముంబై:** దేశ చరిత్రలో అత్యంత వివాదాస్పదమైన అత్యవసర పరిస్థితి విధించిన జూన్ 25వతేదీని 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని శివసేన నేత, పార్లమెంటు సభ్యుడు సంజయ్ రౌత్ తప్పుపట్టారు. ఎమర్జెన్సీని సమర్థించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి అప్పట్లో ప్రధానిగా ఉన్నా అప్పటి పరిస్థితిని బట్టి ఎమర్జెన్సీ విధించి ఉండేవారని అన్నారు. ఎమర్జెన్సీని శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ థాకరే, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కూడా బహిరగంగంగానే సమర్థించినట్టు శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. "వారికి మరో పని లేదు. ఇది (ఎమర్జెన్సీ) జరిగి 50 ఏళ్లయింది. ప్రజలు కూడా ఎమర్జెన్సీని మరిచిపోయారు. ఈ దేశంలో ఎమర్జెన్సీ ఎందుకు విధించారు? కొందరు వ్యక్తులు దేశంలో అరాచకవాదాన్ని వ్యాప్తి చేయాలనుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలు పాటించవద్దని రామ్‌లీలా మైదాన్ నుంచి మన జవాన్లు, ఆర్మీకి పిలుపునిచ్చారు. అలాంటి పరిస్థితిలో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నా ఆయన కూడా ఎమర్జెన్సీ విధించేవారు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశం. కొందరు వ్యక్తులు దేశంలో బాంబులు తయారు చేస్తూ వివిధ ప్రాంతాల్లో బాంబు పేలుళ్లకు పాల్పడ్డారు. అమిత్‌షాకు ఎమర్జెన్సీ గురించి ఏమీ తెలియదని నేను చెప్పదలచుకున్నాను. అప్పట్లో బాలాసాహెబ్ థాకరే కూడా ఎమర్జెన్సీకి సపోర్ట్ చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ సైతం సపోర్ట్ చేసింది" అని సంజయ్ రౌత్ తెలిపారు.


### ఇందిరను సపోర్ట్ చేసిన బాలాసాహెబ్

"శివసేన నేత బాలాసాహెబ్ థాకరే సైతం 1975 ఎమర్జెన్సీని, ఇందిరాగాంధీని బహిరంగంగానే సపోర్ట్ చేశారు. ముంబైలో ఆమెకు స్వాగతం పలికారు. దేశంలో అరాచకవాదాన్ని అదుపు చేయడానికి ఎమర్జెన్సీ అవసరమని బాలాసాహెబ్ భావించారు. అందులో తప్పేముంది? బీజేపీ పదేళ్ల పాలనలో జరిగిందేమిటి? వాళ్లు రాజ్యాంగ పరిరక్షకులు కూడా కాదు" అని సంజయ్ రౌత్ చెప్పరు. ఎమర్జెన్సీ సమయంలో కూడా రాజ్యాంగాన్ని హత్య చేశారని వాజ్‌పేయి భావించలేదని అన్నారు. ఆ తర్వాతే వాజ్‌పేయి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. రాజ్యాంగాన్ని హత్య చేశారని అటల్‌జీనే అనప్పుడు వాళ్లెవరు? అని బీజేపీని ప్రశ్నించారు. చేసేందుకు పనేమీ లేకపోవడంతో వల్లే వారు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, ఎమర్జెన్సీ గురించి మాట్లాడదలిస్తే మోదీ పదేళ్ల పాలనలో ప్రతిరోజూ ప్రజాస్వామ్యం హత్యకు గురవుతున్న విషయాన్ని కూడా గుర్తుచేసుకోవాలని సంజయ్ రౌత్ స్పష్టం చేశారు.



# అంబానీ పెళ్లిలో మహేష్ లుక్

అనంత్ అంబానీ- రాధిక మర్చంట్‌ల గ్రాండ్ వెడ్డింగ్ నిన్న సాయంత్రం ముంబై జియో వరల్డ్ లో జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుక కోసం అంతర్జాతీయ సెలబ్రిటీలు విచ్చేసారు. వారితో పాటు బాలీవుడ్ ప్రముఖులంతా వేడుకలో సందడి చేసారు. చాలా మంది తమ అద్భుత పెర్ఫామెన్సెస్ తో వేదికను రక్తి కట్టించారు. ఆసక్తికరంగా ఈ పెళ్లి వేడుకకు ఇటు దక్షిణాది నుంచి చెప్పుకోదగ్గ సినీసెలబ్రిటీలు అటెండయ్యారు. ఇందులో సూపర్ స్టార్ రజనీకాంత్, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, విక్టరీ వెంకటేష్ తదితరులు ఉన్నారు. చరణ్ తో పాటు ఉపాసన ఈ పెళ్లికి అటెండయ్యారు. సౌత్ నుంచి అతిథుల జాబితా నిజంగా ఆశ్చర్యపరిచింది. అతిథుల్లో రజనీకాంత్ పెళ్లికొడుకు అనంత్ అంబానీతో కలిసి డ్యాన్సులు చేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. మరోవైపు సూపర్ స్టార్ మహేష్ బాబు స్టైలిష్ లుక్ తో షో స్టాపర్ గా మారారు. మహేష్ నలుపు రంగు షేర్వానీ ధరించారు. పొడవాటి గిరజాల జుత్తు గడ్డంతో కొత్తగా కనిపించాడు. అతడి లుక్ నిజానికి రాకుమారుడిని తలపించింది. మహేష్ తో పాటు ఈ పెళ్లిలో భార్య నమ్రత, కుమార్తె సితార సందడి చేసారు. మహేష్ బాబు పొడవాటి జుట్టు గురించి వేదిక వద్ద ఆసక్తికర చర్చ సాగింది. బహుశా ఇది రాజమౌళితో సినిమా కోసం మేకోవర్ అని అందరికీ అర్థమైంది. ఈ కొత్త లుక్ చాలా ముందే రివీలైపోవడంతో అభిమానుల్లో ఒకటే ఉత్సాహం పెరిగింది. ప్రస్తుతం అంబానీ పెళ్లి నుంచి రాకుమారుడిలా కనిపిస్తున్న మహేష్ లుక్ ని అభిమానులు అంతర్జాలంలో వైరల్ గా షేర్ చేస్తున్నారు. ప్రపంచ సాహస యాత్రికుడి రూపం: మహేష్ తదుపరి రాజమౌళి చిత్రంలో ప్రపంచ సాహస యాత్రికుడి పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. పొడవాటి జుట్టు, గడ్డం, స్టైలిష్ మీసాలతో కొత్త రూపానికి షిఫ్టయాడు మహేష్. రాజమౌళి తన పాత్రను రూపొందించడానికి నాటకీయమైన మేకోవర్ కావాలని మహేష్ ని కోరారని తెలుస్తోంది. ఈ కొత్త అవతార్ సోషల్ మీడియాల్లో పెను సంచలనంగా మారుతోంది. మహేష్- రాజమౌళి ప్రాజెక్ట్‌పై విపరీతమైన ఆసక్తిని కలిగిస్తుంది. దీనికి అధికారికంగా టైటిల్ ని ప్రకటించాల్సి ఉంటుంది. కాగా ఈ సినిమాకి సంబంధించిన వర్క్‌షాప్‌లో మహేష్ పాల్గొనబోతున్నారని తెలిసింది. %ూశ్రీంశీ =ఝ౦% - పిక్ టాక్ : సీనియర్ బ్యూటీ అందాల షో మహేష్ నిజానికి ఒక బాలీవుడ్ స్టార్‌కి ఏమాత్రం తక్కువ కాదు. అతడి అసమానమైన ఆకర్షణ, అద్భుతమైన రూపాన్ని నిలకడగా అగ్ర బాలీవుడ్ తారలతో పోల్చారు. మహేష్ కి గతంలో బాలీవుడ్ లో నటించే అవకాశం వచ్చినా కానీ ఎందుకనో తిరస్కరించాడు. కానీ ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలతో హిందీ ఆడియెన్ లోకి దూసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నాడు. సరైన సమయంలో అతడి ప్రయత్నం ఫలిస్తోంది.




## రూ.1000 కోట్ల మైలురాయి దాటిన 'కల్కి 2898 ఏడీ'

సరికొత్త లోకాలను సృష్టించి, ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసేలా దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన విజువల్ వండర్ కల్కి 2989 ఏడీ చిత్రం బాక్సాఫీసును కొల్లగొడుతోంది. తాజాగా ఈ చిత్రం రూ.1000 కోట్ల మైలురాయిని అధిగమించింది. జూన్ 27న రిలీజైన కల్కి తిరుగులేని విజయం సాధించింది. ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపిక పదుకొణే, దిశా పటానీ వంటి భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రం... విడుదలైన ప్రతి చోటా బ్లాక్ బస్టర్ టాక్ తో దూసుకుపోతోంది. కాగా, తమ చిత్రం రూ.1000 కోట్ల క్లబ్ లో ప్రవేశించడంపై చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ స్పందించింది. కల్కి 2898 ఏడీ చిత్రం రూ.1000 కోట్లు దాటి, ఇంకా వెళుతూనే ఉందని వెల్లడించింది. "ఈ మైలురాయి మీ ప్రేమకు నిదర్శనం. ఈ చిత్రం కోసం మేం హృదయపూర్వకంగా పనిచేశాం... మీరు అంతే హృదయపూర్వకంగా మా చిత్రాన్ని ఆదరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం" అంటూ వైజయంతీ మూవీస్ ఓ ప్రకటనలో పేర్కొంది.

## విడుదల తేదీని లాక్ చేసిన 'అలనాటి రామచంద్రుడు'

చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వంలో 'అలనాటి రామచంద్రుడు' సినిమాతో కృష్ణవంశీ తెలుగు ఇండస్ట్రీ లో తెరంగేట్రం చేస్తున్నాడు. ఈ చిత్రంలో మోక్ష కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాని తెలుగురాష్ట్రాలలో %ూఎజ% బ్యానర్ విడుదల చేయనుంది. తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమా ఆగష్టు 2, 2024న విడుదల కానున్నట్లు సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసి ప్రకటించారు. ఈ చిత్రంలో బ్రహ్మాజీ, సీనియర్ నటి సుధ, ప్రమోధిని, వెంకటేష్ కాకమును, చైతన్య గరికిపాటి కూడా కీలక పాత్రలో నటించారు. శశాంక్ తిరుపతి స్వరాలు సమకూర్చగా, ప్రేమ్ సాగర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ ప్రేమకథని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మించారు.




## 'తంగలన్' ట్రైలర్ కి భారీ రెస్పాన్స్




దర్శకుడు పా రంజిత్‌తో స్టార్ హీరో విక్రమ్ 'తంగలన్' సినిమా చేస్తున్న సంగతి అందరికి తెలిసిన విషయమే. ఈ సినిమాపై ప్రేక్షకులకి భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ఆగష్టు 15, 2024న విడుదల కానుంది. ఇటీవలే మూవీ మేకర్స్ ఈ సినిమా ట్రైలర్ ని విడుదల చేసారు. తాజగా ఇప్పుడు ఈ సినిమా యొక్క అన్ని వెర్షన్స్ ట్రైలర్ 10 మిలియన్ వ్యూస్ ని సొంతం చేసుకున్నట్లు చిత్ర బృందం సోషల్ మీడియాలో సరికొత్త వీడియోని విడుదల చేసి ప్రకటించింది. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్ మరియు పార్వతి తిరువోతు కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాలో డేనియల్ కాల్టాగిరోన్, పశుపతి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించనున్నారు. నీలం ప్రొడక్షన్స్, స్టూడియో గ్రీన్ సంస్థ ఈ సినిమాని నిర్మిస్తుంది.

# తండ్రితో సినిమా చెయ్యాలనుకుంటే, కొడుకుతో కుదిరిందా?

'అ!' చిత్రంతో డైరెక్టర్ గా ఇండస్ట్రీకి పరిచయమైన ప్రశాంత్ వర్మ.. కెరీర్ ప్రారంభం నుంచీ భిన్నమైన జోనర్స్ లో సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. 'కల్కి' 'జాంబిరెడ్డి' చిత్రాలతో కమర్షియల్ సక్సెస్ సాధించిన టాలెంటెడ్ డైరెక్టర్.. 'హను-మాన్' మూవీతో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందుకున్నారు. దీంతో ప్రశాంత్ పేరు ఒక్కసారిగా పాన్ ఇండియా వైడ్ గా మారుమోగిపోయింది. అతనితో వర్క్ చేయటానికి చాలా మంది హీరోలు ఆసక్తి కనబరిచారు. కానీ అగ్ర హీరోలందరూ ఇతర కమిట్ మెంట్స్ తో బిజీగా ఉండటంతో ప్రాజెక్ట్ లేట్ అవుతూ వచ్చింది. 'హనుమాన్' తర్వాత ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా 'జై హనుమాన్' చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా స్టార్ట్ చేసి షూటింగ్ కు వెళ్లడానికి అంతా రెడీ చేసుకున్నారు. కానీ హనుమంతుడి పాత్ర పోషించడానికి స్టార్ హీరో కావాలి. అందుకే రెగ్యులర్ షూటింగ్ కి వెళ్ళలేకపోయారు. అదే సమయంలో ప్రశాంత్ వర్మకు బాలీవుడ్ నుంచి పిలుపు రావడంతో.. రణవీర్ సింగ్ తో సినిమా చేయడానికి ప్రయత్నం చేశారు. రణవీర్ సింగ్ కు ప్రశాంత్ వర్మ చెప్పిన కథ నచ్చడంతో వెంటనే సెట్స్ మీదకు తీసుకెళ్ళాలని మేకర్స్ భావించారు. దీనికి 'రాక్షస్' అనే టైటిల్ పెట్టాలని అనుకున్నారు. అన్ని ఏర్పాట్లు చేసుకున్న తర్వాత, కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సినిమా ఆగిపోయింది. ఇలా దర్శకుడు తలపెట్టిన రెండు భారీ ప్రాజెక్ట్స్ లో ఒకటి క్యాన్సిల్ అయితే, మరొకటి హోల్డ్ లో పడింది. ఇలాంటి టైంలో నందమూరి మూడో తరం వారసుడిని హీరోగా పరిచయం చేసే అవకాశం అందుకున్నారు ప్రశాంత్ వర్మ. నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం అభిమానులు చాలా ఏళ్ళుగా ఎదురు చూస్తున్నారు. మంచి ముహూర్తాన తనయుడిని హీరోగా ఇంట్రడ్యూస్ చెయ్యాలని ఇన్నాళ్ళు వేచి ఉన్న బాలయ్య.. ఇప్పుడు మోక్షుని పరిచయం చేసే బాధ్యత ప్రశాంత్ వర్మకు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇటీవలే స్క్రిప్ట్ లాక్ చేయబడింది. ఈ ఏడాదే సినిమా షూటింగ్ ప్రారంభించాలని భావిస్తున్నారు. ఆషాఢం, మూఢం వెళ్లిపోయిన తర్వాత ఈ ప్రాజెక్ట్ ను అఫిషియల్ గా అనౌన్స్ చేస్తారని టాక్ వినిపిస్తోంది. నిజానికి బాలకృష్ణతో సినిమా చేయడానికి ప్రశాంత్ వర్మ ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. వీరిద్దరూ ఇంతకముందు 'అన్ స్టాపబుల్ విత్ ఎన్బీకె' టాక్ షో ప్రోమో కోసం కలిసి పని చేశారు. అప్పటి నుంచే వీరి కాంబోలో సినిమా కోసం డిస్కషన్ నడుస్తూ వచ్చింది. అయితే ఇప్పుడు బాలయ్య తన కుమారుడిని లాంచ్ చేయడానికి ప్రశాంత్ వర్మ లాంటి పాన్ ఇండియా డైరెక్టర్ కరెక్ట్ ఛాయిస్ అని భావించారట. దీనికి తగ్గట్టుగా స్క్రిప్ట్ కూడా కుదరడంతో ప్రాజెక్ట్ ను పట్టాలెక్కించడానికి రెడీ అయిపోయారంట. బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని.. ఓ టాప్ ప్రొడక్షన్ హౌస్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మింస్తుందని వార్తలు వస్తున్నాయి.


నందమూరి మోక్షజ్ఞ